## పదేళ్ళ ప్రజల కష్టాలు బాధలకు

# ముగింపు పలికేలా

- దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ కొత్త రెవెన్యూ చట్టం
- యాచారం, తిరుమలగిరి మండలాలలో ప్రయోగాత్మకంగా అమలు
- కొత్త చట్టానికి ముందే గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగం పునరుద్ధరణ
- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన
- ప్రతి అడుగు ప్రతి పని రెవెన్యూ వ్యవస్థకు వన్నె తెచ్చేలా ఉండాలి
- రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్టుకు కమిటీ
- 33 జిల్లాలకు సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు
- 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా
- దసరాలోపే ఎన్నికల బదిలీల తహసిల్దార్లపై నిర్ణయం
- స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి సమావేశం

4






**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుంచి ముఖ్యంగా ధరణి పోర్టల్, ఆర్వోఆర్ చట్టం - 2020 ద్వారా ప్రజలు పడుతున్న కష్టాలు, బాధల నుంచి విముక్తి కల్పించేలా దేశానికి రోల్ మోడల్ గా ఉండేలా త్వరలో కొత్త రెవెన్యూ చట్టం-2024ను తీసుకురాబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణితో సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులు అభద్రతాభావానికి గురయ్యారని, వారు ఎదుర్కొన్న రెవెన్యూ సమస్యలనుంచి విముక్తి కల్పిస్తామని ఇందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కల్లెక్టర్లు, డిప్యూటీ కల్లెక్టర్లతో మంత్రిగారు ఆదివారం నాడు ఎంసిఆర్ హెచ్ఆర్డిలో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ఏ ప్రజలైతే కాంగ్రెస్ పార్టీ విధానాలను విశ్వసించి అధికారం అప్పగించారో ఆ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోనేవిధంగా రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి సామాన్యునికి అందుబాటులో ఉండేలా రెవెన్యూ సేవలను తీసుకురాబోతున్నాం. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తాం. కొత్త రెవెన్యూ చట్టం రాకముందే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా మా ప్రభుత్వం ఉద్యోగులను, మేధావులను, ఇలా అందరినీ సంప్రదించి వారి సూచనలను, సలహాలను స్వీకరించింది. నల్గొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాలలో పైలట్ ప్రాజెక్ట్ ను నిర్వహిస్తున్నాం. అక్కడ ఎదురయ్యే సమస్యలు మంచి చెడులను పరిగణనలోకి తీసుకుని చట్టాన్ని రూపొందిస్తున్నాం. ఈ చట్టం కూడా తుది దశకు చేరుకుంది. 2020 రెవెన్యూ చట్టంలో ప్రజలకు మేలు చేసే ఏమైనా మంచి అంశాలు ఉంటే, ఎలాంటి భేషజాలకు పోకుండా కొత్త చట్టంలో పొందుపరుస్తాం.

నిన్నటి రోజు స్వయంగా నేను తిరుమలగిరి మండలంలో పర్యటించి రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ ఒక్క మండలంలోనే 4,380 ఎకరాలలో సర్వే నిర్వహిస్తే 1300 ఎకరాలు మోఖా మీద లేని వారికి పాసుబుక్కులు ఉన్నాయనే విషయం బహిర్గతమయింది.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఏ మాత్రం రాజీ పడొద్దని ఈ భూముల పరిరక్షణ కోసం ఇక్కడికి వచ్చిన అధికారుల సూచన మేరకు ప్రతి మూడు నెలలకోసారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో కోర్టుకు సంబంధించిన భూముల విషయంలో లీగల్ టీమ్ తో సమావేశం నిర్వహిస్తాం. రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశంలో స్వయంగా నేను కూడా పాల్గొంటాను. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎవరూ రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నా, ఎవరూ కూడా ప్రభుత్వ భూముల రికార్డులను టాంపరింగ్ చేయకుండా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన రెవెన్యూ రికార్డులను డిజిటలైజేషన్ చేపడుతాం.

కొత్తగా ఉద్యోగంలో చేరిన వారితో పాటు, సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరికీ శిక్షణ తప్పనిసరిగా చేస్తాం. రెవెన్యూ విభాగం ఉద్యోగులకు సంబంధించి జాబ్ చార్ట్ రూపొందించాలని, ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలలో అధ్యయనం చేయాలి. ఈ ప్రభుత్వానికి కండ్లు, చెవులు మీరే. మీరు బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు కలగడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గత పది సంవత్సరాల నుంచి అనుభవిస్తున్న గోసను చెప్పుకోడానికి రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే సామాన్యులను అక్కున చేర్చుకోవాలి, వారితో ఫ్రెండ్లీగా వ్యవహరించాలి. గతానికి ప్రస్తుతానికి తేడా కనబడాలి. వచ్చిన ప్రతి మనిషిని గౌరవించాలి. వ్యవస్థలో ఒకరిద్దరు తప్పు చేయడం వల్ల అందరికి చెడ్డ పేరు వస్తుంది. జాగ్రత్తగా పని చేయండి. ప్రజలకు సేవ చేసే విషయంలో మీ రోల్ ప్రధానమైంది. మీరు వేసే ప్రతి అడుగు ప్రతి పని రెవెన్యూ వ్యవస్థకు వన్నె తెచ్చేలా ఉండాలి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు వీలైనంత ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా రెవెన్యూ యంత్రాంగం చాలా బాగా పని చేసింది. రాష్ట్ర క్యాబినెట్ మీ అందరినీ అభినందించింది. ఇది నాకు చాలా సంతోషంగా ఉంది.

నవభూమి
హైదరాబాద్
07 అక్టోబర్,2024 సోమవారం పేజిలు:15
www.epaper.navabhoomi.in

## ఫాక్స్‌సాగర్ చెరువులో యథేచ్ఛగా

# అక్రమ నిర్మాణాలు

- కొంపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అండతో కబ్జాలు
- ఉనికి కోల్పోనున్న ఫాక్స్ సాగర్
- చెరువులో అక్రమ నిర్మాణాలు - వాణిజ్య అక్రమ నిర్మాణాలు వెంటనే కూల్చి వేసి,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: బిజెపి నాయకులు ఆకుల సతీష్ డిమాండ్
- చెరువు శిఖరంలో అధికారులు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అండంతో భారీ షెడ్డుల నిర్మాణాలు,
- కళ్ళు మూసుకున్న మున్సిపల్ అధికారులు - ఇరిగేషన్ అధికారులు,
- పాక్స్ సాగర్ కనుమరుగై పోవడానికి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు- ఇరిగేషన్ -రెవెన్యూ అధికారులు







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 6:( నవభూమి ప్రతినిధి)** ఫాక్స్ సాగర్ చెరువులో ఎఫ్టిఎల్ -బఫర్ జోన్ నందు ఏదేచ్ఛగా అనుమతులు లేకుండా ఇరిగేషన్ జిహెచ్ఎంసి, కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు -టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు సహాయసహకారాలతోచెరువునాక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు జరగడం వల్లనే ఫాక్సాసాగర్వుఉనికేప్రశ్నార్థ కమవుతుంది. దీనికి మొదటి కారణం రిటైర్ రామారావు కారణం, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు చెరువు ఎఫ్ టి ఎల్ -బఫర్ జోన్ లో జరుగుతున్న చర్యలు తీసుకోకుండా సహకరించడం పై తక్షణమే అతన్ని తొలగించాలని అనుమతులు లేని వాణిజ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని అక్రమ నిర్మాణాలు చెరువులో చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారుఫాక్ సాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ (%ూ80-ూ%81) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చెరువు శిఖంలోనే అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం జరుగుతున్న కొంపల్లి మున్సిపల్ అధికారులు/ప్రజా ప్రతినిధుల సహకారంతో జరుగుతుంది కాబట్టే చర్యలు తీసుకోవడం లేదు.ఎఫ్ టి ఎల్ %ూ25-ూ%26 మధ్య







కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో బఫర్ జోన్ నందు నాలుగు భారీ షేడ్స్ నిర్మాణం జరుగుతుంది. జీడిమెట్ల జీహెచ్ఎంసీ మున్సిపల్ అధికారులు అనుమతులు లేని షేడ్స్ ఎందుకు కూర్చో లేదో అర్దం కావడం లేదంటున్నారు

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 6:(నవభూమి ప్రతినిధి)** దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్ బాచుపల్లి విలేజ్ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలోపాల్గొనిప్రజలుఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కొరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్. ఎమ్. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి. అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం, హరి వర్ధన్ రావు, పాల్గొన్నారు

## దుర్గామాతను దర్శించుకున్న కార్పొరేటర్, మేకల సునీత రాము యాదవ్ దంపతులు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న దేవి మండపాలను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా యాదవ్ నగర్ శ్రీ సిద్ధి వినాయక దేవాలయంలో శ్రీ మహా లక్ష్మీ దేవి అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం దిశగా అడుగులు

■ కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహణ





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి –** బీసీ లు సామజికంగా ఆర్థికంగా రాజకీయ గా సాంస్కృతికంగా అభివృద్ధి చెందడానికి మన ఆ లోచన కార్యక్రమం నిర్వాహ న నాగోల్ లో కటకం నర్సింగ్ రావ్ ఆధ్వర్యంలో నిర్వహణ వారు మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాల గురించి పాలక పక్షంలో ఉన్న వారు ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోలేదు రాజకీయంగా రిజర్వేషన్స్ రాలేదు విద్యా వైద్యం స్థానిక సంస్థ ల లో రిజర్వేషన్ లు లేవు ఉన్న జనాభా ప్రకారం ప్రతి విషయంలో బీసీలకు 50 శాతం వాటా దక్కాల్సిందే 58% ఉన్న బిసి లు డిమాండ్ స్థాయి లోనె ఉన్నాం రాష్ట్రము నుండి దేశం వరకు గొప్ప సంఘటనలు నిర్వర్తించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే కొండా లక్ష్మణ్ బాపూజీ చాకలి ఐలమ్మ కొమురం భీం దొడ్డి కొమురయ్య సర్దార్ సర్వాయి పాపన్న వీరంతా ఎవరు బీసీలే 2000 సంవత్సరాల క్రితమే బీసీల మంతా రాజులము ఇప్పుడు బానిసలుగా ఎందుకు మారాము గుర్తుంచుకోవలసిన విషయం ఇప్పుడున్న ప్రభుత్వానికి ఈ డబ్ల్యూ ఎస్ అని గుర్తు చేస్తే అది ఎట్లుంటది అని అన్నారు సెక్రటేరియట్లో ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగుల వాటా ఎక్కడ దాగి ఉంది భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్రంలోనే బీసీలు వెనుకంజ బీసీలు జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉంది ఇప్పటికైనా ఐకమత్యం చాటకపోతే ముందు తరాల వారికి చావు దెబ్బ తప్పదు బీసీలు రాజ్యాధికారం పొందినప్పుడే మాత్రమే అభివృద్ధిని చూస్తాము ప్రధాన వక్తలు మాట్లాడుతూ పార్టీ నిర్మాణం చేస్తే బాగుంటుంది అని వాపోయారు ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ కెవి గౌడ్ సోషల్ జస్టిస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల గౌడ్ నరహరి ఆనందం ఆంజనేయులు కోట్ల వాసు చిన్నం శ్రీనివాస్ పర్వతం వెంకటేష్ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కలిసి మెలిసి ఉందాం-కాలనీ అభివృద్ధికి కృషి చేద్దాం










**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** రాక్ టౌన్ కాలనీ సొసైటీ సర్వసభ్య సమావేశంలో వక్తలు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆదర్శ కాలనీగా అభివృద్ధి చెందుతున్న రాక్ టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం సొసైటీ కార్యాలయం ప్రాంగణంలో జరిగింది. సొసైటీ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షుడితో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు మణిపాల్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి జి.నాగరాజు, సలహాదారులు మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు మాట్లాడారు. వీరితో పాటు పలువురు సొసైటీ కార్యవర్గ సభ్యులు, సాధారణ సభ్యులు కూడా కాలనీ సమస్యలు, సొసైటీ పని తీరుపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు స్వాతంత్ర్య సమరయోధుడు, రిటైర్డ్ డిఎస్పీ చంద్రప్రకాష్, సొసైటీ సభ్యుడైన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్యను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాలనీకి సేవలందించిన వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందిని సన్మానించి దుస్తులు అందజేశారు. వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రేమ్ కుమార్, లైన్స్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సివరేజ్ బోర్డు జేటీవో అంజిరెడ్డి, హుస్సేన్, ఎలక్ట్రిసిటీ ఆటోనగర్ ఏఈ దిలీప్, బండ్లగూడ అసిస్టెంట్ లైన్ మెన్ ఐలేష్, శానిటేషన్ జవాన్ లక్ష్మయ్య, ఎస్ ఎఫ్ఐ కుమార్, స్వీపర్స్ డేవిడ్,మేరీ, స్వప్న, మరియమ్మ, బాలమ్మ, ఈరమ్మ, భాగ్య, జీహెచ్ ఎంసీ ఎలక్ట్రికల్ మెయింటనెన్స్ రమేష్, అశోక్ లను సమావేశానికి ఆహ్వానించి సన్మానించారు. రాక్ టౌన్ కాలనీకి సర్వీస్ చేస్తున్నందుకు మమ్మలందరిని గుర్తించి సొసైటీ సభ్యులందరి ముందు సత్కరించినందుకు చాలా సంతోషంగా ఉందని సన్మాన గ్రహీతలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు బి. మాధవ రెడ్డి,పి. రాంరెడ్డి,పి. సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, నవీన్, రాంచంద్రా రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐలో ఐఎఫ్టియు విలీన పోస్టర్ ఆవిష్కరణ

**గుండాల అక్టోబర్ 6 నవభూమి:** టియుసిఐ లో ఐ ఎఫ్ టి యు విలీన సభకు ముద్రించిన గోడ పత్రికను గుండాల మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఐ ఎఫ్ టి యు గుండాల ఏరియా కమిటీ అధ్యక్షులు గడ్డం రమేష్, కోడూరి జగన్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగు టియుసిఐ లోకి, ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని, గుండాల మండల కేంద్రంలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటితరంగా కార్మికులను విజ్ఞప్తి చేశారు. 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో ఐఎఫ్టియుని విలీనం చేసి, కార్మికుల హక్కుల కోసం, దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలో ఈ దాడిని ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలని, మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను కడు బానిసలు చేసే ఈ లేబర్ కోడ్ ను అమలు చేయకుండా దేశ వ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐ లోకి ఐ ఎఫ్ టి యు విలీనం అని అన్నారు. ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు, గుండాల మండల ఏరియా కమిటీ నాయకులు, మొక్క నరి, సాయి, మోకాళ్ళ పాపయ్య, విజయరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యం నీడలో ఆర్ది కాంప్లెక్స్ నిర్వహణ

**ఎక్కడికక్కడే చెత్తాచెదారం**

**భూగర్భం నుంచి డ్రైనేజీ లీకేజీ**

**వినియోగదారుల ఆందోళన**








**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 6 :** సికింద్రాబాద్ చర్మాస్ ఎదురుగా ఉన్న ఆర్ది కాంప్లెక్స్ నిర్వహణలో సంబంధిత యాజమాన్యం శ్రద్ధ వహించకపోవడంతో కాంప్లెక్స్ లో ఎక్కడి చెత్త అక్కడే పేరు క పోయింది భూగర్భం నుండి డ్రైనేజీ లేక్ కావటంతో కాంప్లెక్స్ లోకి రకరకాల పనులు వ్యాపార నిమిత్తం వచ్చిపోయే వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డుపైన చెత్తాచెదారం ఎక్కడికక్కడే నిలిచిపోయి కాంప్లెక్స్ లోపల డ్రైనేజ్ డీకేస్ తో నీరు నిండిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పారిశుధ్య నిర్వహణ అంశాలపై ఆర్ది కాంప్లెక్స్ యాజమాన్య అసోసియేషన్ నిర్లక్ష్యం వహించడం పట్ల వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ

**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్ శిల్పకళా వేదికలో వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కె.కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, లైబ్రేరియన్స్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ లకు సంబంధించి ఎంపికైన 1635 మందికి నియామక పత్రాలు అందించనున్న సీఎం.





### హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేస్ 2 కి సంబంధించి

# కారిడార్ 4, కారిడార్ 9లో మార్పులు చేయాలి

- కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన శ్రీరాములు అందెల
- సీఎం రేవంత్ రెడ్డి ని మరియు మెట్రో రైల్ ఎండిని కలిసి వినతిపత్రం అందజేస్తాం - శ్రీరాములు అందెల





**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** ఇటీవల మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి మెట్రో రైల్ ఫీజ్ 2 కి సంబంధించిన కొత్త కారిడార్లను ప్రకటించారు అందులో కారిడార్ 4 విమానాశ్రయ మెట్రో కారిడార్ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు ఇట్టి రూట్ మ్యాప్ నాగోల్ నుండి ప్రారంభమై ఎల్బీనగర్ మందమల్లమ్మ చాంద్రాయణగుట్ట ఆరంగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కిలోమీటర్లు ఉంటుందని, కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్లు అనగా 4, 9 కారిడార్లు కలిపితే 76 కిలోమీటర్లు గా ప్రకటించారు దీంట్లో భాగంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ




సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కారిడార్ 4, 9 రూటును మార్చాల్సిందిగా దానికి గాను నాగోల్ – ఎల్బీనగర్– మంద మల్లమ్మ – బాలాపూర్ చౌరస్తా – శివాజీ చౌక్ – ఆర్ సి ఐ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ – మహేశ్వరం గేట్ – కందుకూర్ ఫోర్త్ సిటీ వరకు కొత్త రూట్ మ్యాప్ ను ప్రతిపాదించారు ఈ కొత్త రూట్ మ్యాప్ ద్వారా 76 కిలోమీటర్లు మెట్రో లైన్ కేవలం 41 కిలోమీటర్ల తో పూర్తి చేయవచ్చని కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి వినతి పత్రం, కొత్త రూట్ మ్యాప్ ను అందజేశారు దానికి గాను కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి కి మరియు మెట్రో రైల్ ఎండి కి కూడా ఇట్టి రూట్ మ్యాప్ ను, వినతిపత్రం అందజేయాలని శ్రీరాములు కి తెలిపారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కౌన్సిలర్ కాంటెకర్ మధుమోహన్, కార్పొరేటర్లు బిక్షపతి చారి బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ధృవపత్రాల అందజేత






**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** వివిధ శాఖలకు సంబంధించి నోటిఫికేషన్లు ఇచ్చిన ఆనాటి ప్రభుత్వం మీ ఉద్యోగాలు ఇవ్వడం బాధ్యతగా భావించలేదు. ఉద్యోగాల కోసం నిరీక్షించి నిరీక్షించి ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే పరిస్థితి. నిరుద్యోగ జంగ్ సైరన్ మోగించిన నాడు.. వాళ్ల ఉద్యోగాలు ఊడితేనే మీకు ఉద్యోగాలు వస్తాయని నేను చెప్పా. మా మాటపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ ను గెలిపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 90రోజుల్లోనే మేం ప్రమాణ స్వీకారం చేసిన చోటే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. దసరా పండగ నేపథ్యంలో తెలంగాణలో ప్రతీ కుటుంబంలో ఆనందం చూడాలని ఇవాళ మరిన్ని నియామక పత్రాలు అందిస్తున్నాం. 1635 మందికి ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందించడం సంతోషంగా ఉంది. మీ చప్పట్లలో మీ సంతోషం, మీ కుటుంబ సభ్యుల ఆనందం కనిపిస్తుంది. ఏళ్లుగా నిరీక్షించిన మీ కల ఇవాళ సాకారమవుతోంది. వందలాది మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ ఏర్పడింది. అలాంటి తెలంగాణ పునర్నిర్మాణంలో మీరు భాగస్వాములు కాబోతున్నారు. ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. ఇది భావోద్వేగం. ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించండి. లక్షలాది మంది హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లను మీరు ఆదర్శంగా తీసుకోవాలి. హైదరాబాద్ లో వందల ఏళ్ల క్రితం నిర్మించిన అద్భుత కట్టడాలున్నాయి. వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు. కాళేశ్వరం కట్టినవారిని ఆదర్శంగా తీసుకుంటారో... నాగార్జున సాగర్ కట్టిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఆలోచించుకోండి.. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి పదవీ విరమణ వరకు ఒకే విధంగా వ్యవహరించండి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మీ అందరిపై ఉంది. తన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచుకున్న కేసీఆర్ ... 2015లో నోటిఫికేషన్లు ఇచ్చిన వాళ్ళకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని.. విద్యార్థి నిరుద్యోగుల త్యాగాలను కేసీఆర్ కవచంగా మార్చుకున్నారు.. ఇవాళ ముసుగు తొలగిపోవడంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అక్టోబర్ 9న 11,063 ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించబోతున్నాం. ఇది మా చిత్తశుద్ధి.. ఇది మా బాధ్యత. మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని మేం నిర్ణయం తీసుకున్నాం. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ చేతుల మీదుగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ జరగబోతుంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు మూసీ కంపులోనే బ్రతకాలా? మూసీ పరివాహక ప్రజలకు ఇండ్లు కట్టించి వారికి మంచి భవిష్యత్తును అందిద్దాం. ప్రతీదానికి అడ్డుపడటం కాదు.. మూసీ బాధితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి. ఈటెల అంగి మారింది కానీ.. వాసన మారలేదు. హరీష్, కేటీఆర్ మాట్లాడిందే ఈటెల మాట్లాడుతున్నారు. ఈటెల ఇప్పటికైనా పేదల వైపు నిలబడాలి. ఇలా వచ్చి అలా వెళ్లడం కాదు... ధైర్యం ఉంటే కేసీఆర్, హరీష్, ఈటెల మూసీ పరివాహక నివాసాల్లో వారం రోజులు ఉండండి వాళ్ల కష్టాలు, బాధలు తెలుస్తాయి..

# కబ్జా చేస్తే ఆ ఇల్లు కూల్చివేస్తామని బీఆర్ఎస్ నేతలే అప్పట్లో హెచ్చరించారు

**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** హైడ్రా పేరుతో మూసీ నదికి అప్పై చేయడం కబ్జా చేయడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ నేతలే కబ్జాలకు పాల్పడి చెరువులను కుంటలను మాయం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ ఆరోపించారు ఏసిగార్డ్స్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాత్రికి వెళుతూ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్ రెడ్డి పై ఆరోపణ చేయడం సబబు కాదని ఆయన అన్నారు ఒకప్పుడు కేటీఆర్ మోసి నదిని పై కబ్జా చేస్తే ఆ ఇల్లు కూల్చివేస్తామని హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు రాష్ట్ర మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ హైడ్రా పేరుతో రాష్ట్రాన్ని సుందరీకరణ చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ వారు లేనిపోని ఆరోపణ చేయడం సబబు కాదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ వారు చేసే ఆరోపణ మానుకోవాలని ఆయన చెప్పారు ప్రజలకు మంచి పనులు చేస్తుంటే గిట్టనికొందరు ఆరోపణ చేయడంలో అర్థం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు హైదరాబాద్ పేరుతో రాష్ట్రాన్ని దోపిడీ చేయడం లేదని ప్రభుత్వం మీద చేసే ఆరోపణలు మానుకోవాలని ఆయన కోరారు

# రాజేంద్రనగర్ లో ప్రమాదకర బైక్ రేసింగ్

## రేసర్లను అదుపులోకి తీసుకొని బైక్స్ సీజ్ చేసిన పోలీసులు





**రాజేంద్రనగర్ అక్టోబర్ 06 (నవభూమి)** రోడ్ల పై స్పోర్ట్స్ బైక్ తో రయ్ రయ్ మంటూ ప్రమాద కరమైన స్టంట్స్ చేస్తున్న యువకులను ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకొని స్పోర్ట్స్ బైక్స్ ను సీజ్ చేశారు.ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంరంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం డైరీ ఫాం వద్ద ఆదివారం మితిమీరిన వేగం తో బైక్ రేసింగ్ కు పాల్పడుతున్న యువ రేసర్లను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. వీకెండ్ కావడంతో హైదరాబాద్ శివారులో ప్రమాద కర బైక్ రేసింగ్ కు పాల్పడుతున్న రేసర్లను అదుపులోకి తీసుకొని బైక్స్ ను సీజ్ చేశామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# విద్యార్థులను సన్మానించిన నాయకులు

**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 6:** కల్లూరులో మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృపా సత్య సువార్త చర్చి పాస్టర్ దయాకర్ కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్, షేక్ యాకూబ్ అలీ, బైర్ల కాంతారావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, దయాల కిషోర్ దత్, ఎండి అయూబ్, ఎనుముల రాము, కుంచాల గురవయ్య, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, అచ్చేపల్లి కిషోర్, ఉబ్బన బాబురావు, బొడ్డు తిరుపతిరావు, కల్లూరు కాంగ్రెస్ యువ నాయకుడు బొల్లం ఉపేందర్ గౌడ్, సంఘస్తులు పాల్గొన్నారు.

# అక్షర స్టడీ స్పేస్‌ను ప్రారంభించిన ఎంపీ



**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ దోమలగూడలోని అరవింద్ నగర్ లో ఆదివారం అక్షర స్టడీ స్పేస్ ను ప్రారంభించారు, ఈ స్టడీ స్పేస్ పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత కోసం ఏసీతో పాటు అనువైన కుర్చీలు, టేబుల్స్ తో సౌకర్యవంతంగా ఏర్పాటైంది, ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని,మున్నూరుకాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ పటేల్ దీన్ని నెలకొల్పారు, యువత పోటీ పరీక్షలకు ప్రశాంత వాతావరణంలో సంసిద్ధులయ్యేందుకు గాను అనిల్ ఇంతకు ముందు 2 స్టడీ హాల్స్ నెలకొల్పారు, ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తో కలిసి దీన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ తన అనుచరులతో కలిసి టపాకాయలు కాల్చుతూ,వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య



ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి తన గోత్ర నామంతో పూజ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఎంపీ రవిచంద్ర, సుధీర్ కుమార్ లను సంజీవ్, అనిల్,యాద క్రాంతి,సీహెచ్.మహేందర్, మామిడి బాలకృష్ణ, సంజీవ్, అశోక్ రెడ్డి,శ్రీను, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్,చందు, కిశోర్, హుస్సేన్ తదితరులు శాలువాలతో సత్కరించారు, ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అనిల్, సంజీవ్,క్రాంతిలతో పాటు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, డెకరేషన్ గన్స్ పేల్చారు

# త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడి




**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి–** ఐదువేల కోట్లతో ఈ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నము. దసరా పండుగకు ముందు రోజు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్నాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైనది తెలంగాణ మానవ వనరులు ప్రపంచంతో పోటీపడేలా కావలసిన నిధులు కేటాయించి విద్యపై దృష్టి పెడతామని చెప్పాము ఆ మేరకు పనులు ప్రారంభిస్తున్నాము 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో 12%ప్ర% క్లాస్ వరకు విద్యాబుద్ధులు ఇక్కడ నేర్పిస్తాం ప్రస్తుతం రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ కళాశాలలు పక్కాభవనాలు లేక కళ్యాణ మండపాలు, అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు బలహీన వర్గాలకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందించాలని ఇందిరమ్మ ప్రభుత్వ నిర్ణయించింది 20 నుంచి 25 ఎకరాల్లో ప్రతి నియోజకవర్గములో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తాం.. ఇప్పటివరకు 25 నియోజకవర్గాల నుంచి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కావాల్సిన భూమి ఇతర వివరాలు పంపారు వాటిని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించి నిర్మాణాలు ప్రారంభిస్తున్నాం మిగిలిన నియోజకవర్గాల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా నిర్మాణాలు ప్రారంభిస్తాం దసరా పండగకు ముందు రోజే రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి భూమి పూజ చేస్తాం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి మూడు నెలలుగా కసరత్తు చేసి ఓ రూపానికి తెచ్చిన యావత్ మంత్రిమండలి, చీఫ్ సెక్రటరీ మొదలు వివిధ శాఖల ఉన్న అధికారులకు అభినందనలు రాష్ట్రంలో ప్రస్తుతం 1023 రెసిడెన్షియల్ పాఠశాలలో ఉండగా ఇందులో 662 పాఠశాలలో అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి ఈ ఒక్క సంవత్సరంలోనే మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలపై ఐదు వేల కోట్లు ఖర్చు చేయబోతుంది గత ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలకు ఒక ఏడాదిలో కేటాయించిన మొత్తం 73 కోట్లు మాత్రమే గత కొన్ని సంవత్సరాలుగా ఆయా నియోజకవర్గాల్లో ఉండే ఉష్ణోగ్రతలు, గాలి వాటం, వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఆధునిక రెసిడెన్షియల్ భవనాల నిర్మాణం జరుగుతుంది గ్రీన్ ఎనర్జీని వినియోగించుకోవడంతోపాటు అన్ని వర్గాల వారు కలిసి ఒక చోట ఓ కుటుంబములా చదువుకునే లా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో భవనాల నిర్మాణం జరుగుతుంది కేవలం చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణ కాకుండా క్రీడలు, వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామన్నారు. విద్యార్థులకు ఏ కొరత లేకుండా చూసే కార్యక్రమంలో భాగంగా థియేటర్ నిర్మించి శాటిలైట్ ద్వారా పిక్చర్స్ సైతం ప్రదర్శించే ఆలోచనలో ఉన్నామన్నారు. పేద వర్గాల వారు వారి బిడ్డలను ఈ పాఠశాలల్లో చేర్పించి విరివిగా ప్రచారం నిర్వహించాలని కోరారు

# పదేళ్ళ ప్రజల కష్టాలు బాధలకు ముగింపు పలికేలా

(1వ పేజీ తరువాయి) ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. ఆర్థిక పరమైన అంశాలలో కొంత ఆలోచన చేస్తాం కానీ ఉద్యోగుల పదోన్నతులు వంటి అంశాలను తక్షణమే పరిష్కరిస్తాం. 33 జిల్లాలలో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను క్రియేట్ చేస్తాం. అలాగే 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించడానికి చర్యలు తీసుకుంటాం. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసిల్దార్లను పూర్వ స్థానాలకు బదిలీ చేయడానికి దసరాలోపే నిర్ణయం తీసుకుంటాం. ఉద్యోగులు చెప్పినట్లుగా యూనిఫార్మ్ గా అందరికీ ఒకే రకమైన వాహనాలు ఉండాలన్న ఆలోచన చాలా మంచిదే, కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోండి. సరైన సమయంలో దీనిపై నిర్ణయం ఖచ్చితంగా తీసుకుంటాం. వాహనాల అద్దెలకు సంబంధించి ఈ నెల చివరి వరకు 50% క్లియర్ చేస్తాం. గత ప్రభుత్వం మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలను పెంచింది కానీ అక్కడ మౌలిక సదుపాయాలను విస్మరించింది. దాదాపు 200 మండలాలకు సొంత భవనాలు లేవు. గత ప్రభుత్వం మాదిరిగా ఆర్భాటాలకు, హెచ్చులకు పోవద్దు. అప్పులు చేసి ఉన్న బిల్డింగ్ లను కూలగొట్టి సెక్రటేరియట్ ను నిర్మించడం అవసరమా ? కొన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలు ఉన్నా కూడా కొత్తవి నిర్మించారు. లేని దగ్గర కట్టడం అవసరమే, కానీ ఉన్నవాటిని కూల్చి కట్టడం అవసరమా ? ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం కాదా ? నేనైతే ఇటువంటి పనులు చేయను" అని అన్నారు. రెవిన్యూ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలలో రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రజలకు అనువైన విధంగా రెవెన్యూ సంస్కరణలు చేపట్టాం. దాదాపు 3.50 లక్షల ధరణి ధరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురుశెట్టి, తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ (ఎక్స్.బ్రా.) డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఏ. భాస్కర రావు, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో దాదాపు మూడు గంటలపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చిన డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, గత ప్రభుత్వంలో ఎదురైనా సమస్యలు ముఖ్యంగా ధరణి వల్ల ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు, 2020 రెవెన్యూ చట్టం తర్వాత రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అయిందని గ్రామానికి రెవెన్యూ వ్యవస్థను పర్యవేక్షించే సిబ్బంది లేకుండా పోయారని మండలాలలో తహసిల్దార్ కార్యాలయాలు స్మశానాలు తలపించే విధంగా ఉన్నాయని గత నాలుగైదు సంవత్సరాలనుంచి ఎదురైన సమస్యలు ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు.

## సింగపూర్‌లో టెన్త్ ఎఫ్ కె కె ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో భారత జట్టుకు రజత పతకం



**ఖైరతాబాద్, అక్టోబరు 6 (నవభూమి ప్రతినిధి),** సింగపూర్ లో జరిగిన .టెన్త్ ఎఫ్ కె కె ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లో మన భారత జట్టు రజత పతకం గెలుచుకున్నారుటీమ్ ఈవెంట్ ఫైనల్స్ లో మలేసియా తో పోరాడి 3-2 తో ఓడిపోయి భారత్ ద్వితీయ స్థానం లో నిలిచింది... ఈ టోర్నీలో చాలా మంది ఒలింపిక్స్ ఆడిన వివిధ దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు... భారత్ తరపున మన హైదరాబాద్ నుండి ముప్పాల వేణు గోపాల్ ,లింగేశ్వర్,లక్ష్మీ నారాయణ రయ్యు, యు వి ఎన్ బాబు ,జితేందర్ రెడ్డి, నంద గోపాల్ కిదాంబి, డాక్టర్ రవి కిరణ్ మరియు జ్ఞాన ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. విద్యాధర్ మన జట్టు కి కెప్టెన్ గా ఉండి మన జట్టుని ముందుకు నడిపించారు.హైదరాబాద్ చేరుకున్న మన భారత టీం అందరిని మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ సభ్యులు మరియు క్రీడాకారులు అభినందించారు.ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ చైర్మన్ వేణు ముప్పాల మాట్లాడుతూ పు కాక్ కియాంగ్ ,తౌఫిక్ హిదాయత్ ,బోన్సాక్ మరియు బ్రెయిస్ లాంటి దిగ్గజాలతో కలిసి ఆడటం వల్ల ఎంతో తెలుసుకున్నాం అని చెప్పారు...

## వారాహీ దేవి అవతారం ఎత్తిన అమ్మవారి నుంచి దర్శించుకున్న: కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 6: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ లోని వెలసినటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా 4వ రోజు అమ్మవారిని శ్రీ వారాహి దేవి అమ్మవారు అవతారాన్ని అలంకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తకొలను శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆలయానికి వెళ్ళి శ్రీ వారాహి దేవి అవతారం ఎత్తిన అమ్మవారిని దర్శించుకొని అనుగ్రహం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ముందస్తు పరీక్షలతో కేన్సర్‌ను కట్టడి చేద్దాం

■ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 6, నవభూమి ప్రతినిధి-** కేన్సర్ వ్యాధి వయసు, లింగ బేధం లేకుండా లక్షలాది మంది జీవితాలను కబలించివేస్తుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ సంస్థ "రన్ ఫర్ గ్రేస్ %-% స్క్రీన్ ఫర్ లైఫ్" అనే నినాదంతో గచ్చిబౌలిలో నిర్వహించిన గ్రేస్ రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మన దేశంలో కేన్సర్ వ్యాధి లక్షలాది మంది పేదల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని.. దీన్ని కట్టడి చేసేందుకు మనమంతా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం డిజిటల్ హెల్త్ కార్డులను అందించడమే కాకుండా.. కేన్సర్ వ్యాధి కట్టడికి అనేక చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే తగ్గించుకోవచ్చని డాక్టర్లు, నిపుణులు చెబుతున్నప్పటికి ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి ముదిరి ప్రాణాలను హరిస్తుదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వారు ఉచిత కేన్సర్ స్క్రీనింగ్‌లు చేస్తూ ప్రజలను కేన్సర్ బారిన పడకుండా అవగాహన కల్పించడంతో పాటు నిరుపేదలచికిత్సకు సహాయం అందించడం మంచి విషయమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రజలు కేన్సర్ బారిన పడితే.. చికిత్స కు డబ్బులు లేక వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్న




మంత్రి.. గ్రేస్ ఫౌండేషన్ వారు గ్రామీణ ప్రాంతాల్లో కేన్సర్ మొబైల్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణులకు కేన్సర్ పై అవగాహన కల్పించడమే కాదు, కేన్సర్ నిర్ధారణ అయిన వారికి చికిత్సకు అండగా నిలుస్తుండటంపై అభినందించారు. గ్రేస్ కేన్సర్ రన్ అనేది ఒక కార్యక్రమం కాదు, కేన్సర్ పై పోరాడే ఉద్యమమని ఆయన అన్నారు. అంతకు ముందు కేన్సర్ రన్ లో పాల్గొన్న మంత్రి డీజే టిల్లు పాటకు నృత్యం చేసి యువతను ఉత్సహపరిచడంతో పాటు జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లితో పాటు వేలాదిగా యువత రన్ లో పాల్గొన్నారు.

# మోడి సంక్షీర్ణ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై చిన్నచూపు

■ హైడ్రా పేరుతో పేదలకు అన్యాయం చేస్తే, సహించేది లేదు : సిపిఎం నాయకుల హెచ్చరిక

■ కేరళ, తెలంగాణకు వరద సాయంలో అన్యాయం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నవభూమి ప్రతినిధి):** మహాసభ కామ్రేడ్ కమలాకర్ రెడ్డి ప్రాంగణం షాపూర్ నగర్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు వరప్రసాద్ ఆవిష్కరించారు అనంతరం .మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శిపూలమాలవేసినివాళులర్పించడం జరిగింది అనంతరం ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ సంకీర్ణ ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై నియంత్రణ లేకుండా పేదలపై భారాలను మోపుతున్నారని వరద సహాయక చర్యల్లో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను చిన్నచూపు చూపుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తూ అధికార ని దుర్వినియోగం చేస్తున్నారని ఉదాహరణకు తెలంగాణ కేరళ వరద సహాయక నిధుల విడుదలలో తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని మూసి సుందరీకరణ పేరుతోటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పేదల ఇల్లు కూల్చడం అమానుషమని హైడ్రా పేరు తోటి పేదలను అన్యాయం చేస్తే సిపిఎం పార్టీ చూస్తూ





ఊరుకోదని పేదల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని గతంలో వేల ఎకరాల ప్రభుత్వ భూముల్ని ఆక్రమించిన వాళ్ల దగ్గర నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని అన్నారు అనంతరం పార్టీ మండల మహాసభకు 40 మంది ప్రతినిధులు హాజరై చర్చలలో పాల్గొని పార్టీని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో విస్తరించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని కేంద్రంలో ఉన్న బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు అనంతరం పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల కార్యదర్శిగా కీలుకాని లక్ష్మణ్ మండల కమిటీ సభ్యులుగా పసుల అంజయ్య బి, సత్యం, రావుల స్వాతి ఈ, దేవదానం డి, కరుణాకర్ ఎండి, జాకీర్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ అశోక్ పార్టీ సభ్యులు కే ,హరిప్రసాద్ జి, వెంకన్న కే, బీరప్ప పి,శంకర్ ఆర్, లక్ష్మి ఆంజనేయులు, కే, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గోపాల్ ముదిరాజ్

**ఎల్‌బి నగర్ నవభూమి ప్రతినిది-** ఈరోజు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా గోపాల్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నిక చేసినందుకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కే జగదీశ్వర్ యాదవ్ మరియు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని చ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్‌కి ఎల్లవేళలా నాకర్థవ్యాన్ని నిర్వర్తిస్తాను అసోసియేషన్‌కి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తాను అని తెలియజేశారు, నూతనంగా ఎన్నికైన ఎలెక్టెడ్ బాడీ ప్రెసిడెంట్ ఎం రవి కుమార్ బి సుధాకర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ఈ రాజు ట్రెజరర్‌గా ఎం మహేందర్ రెడ్డి సిఐ జే చంద్రమోహన్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా యమ్మ భాష పల్లెల శ్రీనివాసరెడ్డి మొదలగువారు నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు



# శ్రీలక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మణి మణి అనందకుమార్ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం






**ఖైరతాబాద్, అక్టోబరు 6 (నవభూమి ప్రతినిధి),** అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న దానం మహ గొప్పది అన్నం వృదా చేయకూడదు పారవేయకూడదు కొంత మంది ఆకలితో ఉన్న వారికి రోడ్ సైడ్ నిరాశుయులకు ఆకలితో ఉన్న వారికి బిక్చాటులకు ఈ అన్న దానం చేయడం జరిగింది అని నేను నా కూమారుడు మణి మణి హరిచర్ కూమారా చౌర్యులు రైల్వే స్టేషన్ల బస్టాండ్ వద్ద దాదాపు గా నూట యాభై మందికి ఈ ఆహారం ఆకలితో ఉన్న వారికి పెట్టడం జరిగింది మానవ సేవయే మాదవ సేవా సర్వే జన సుఖినోభవంతు అందరు బాగుండాలి అని కోరుకునే మణి మణి అనడ్కుమార్ మీ శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షలు మహబుబ్ నగర్ తెలంగాణ రాష్ట్రం ఈ సేవ కార్యక్రమం చెయ్యటం మనసుకి చాలా సంతోషాన్ని ఇస్తుంది అని అన్నారు

# కుత్బుల్లాపూర్ భారత కమ్యూనిస్టు మార్క్సిస్ట్ సిపిఎం మండల కార్యదర్శి కిలికాన్ లక్ష్మణ్ రెండోసారి ఎన్నిక



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 6: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ మండల సిపిఎం కార్యదర్శి గా రెండోసారి కీల్ కాని లక్ష్మణ్, కుత్బుల్లాపూర్ భారత కమ్యూనిస్టు మార్క్సిస్ట్ సిపిఎం మండల కార్యదర్శి కిలికాన్ లక్ష్మణ్ రెండోసారి ఎన్నికయ్యారు

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో

# ఘనంగా దేవి నవరాత్రి వేడు



**కుత్బుల్లాపూర్ ,అక్జోబర్ 6: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, సాయి బృందావన్ కాలనీ, బాచుపల్లి ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రి వేడుకలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... కేటీఆర్ కాలనీలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద , హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు. అనంతరం దేవాలయ సభ్యులు శాలువాతో సత్కరించారు, ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు సాంబాశివా రెడ్డి, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు. సాయి బృందావన్ కాలనీలో ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సాయి బృదవనం ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి కార్యంలో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, నాయకులు సాంబాశివా రెడ్డి, బొబ్బా శ్రీను, ముత్యాలు, బిక్షపతి, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు. బాచుపల్లిలో. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లో కార్పొరేటర్ ఆగం రాజు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ చేపట్టిన ప్రతీసారి అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సతీష్ , కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# నియో స్కిన్ సెంటర్ ప్రారంభం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి, చైర్మన్ గాంధీ
- ఫిలిం ఛాంబర్ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగరావు




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 6:** నియో స్కిన్ ఆధ్వర్యంలో మాదాపూర్ లో నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు, పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొట్టిముక్కల పాండురంగ రావు నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంలో విశిష్ట అతిథిగా పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు ప్రభాకర్, చంద్రహాస్, రాజేష్, రామ్ నగర్ బన్నీ మూవీ టీం, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎంవి ప్రసాద్, అవంతిక శ్రీనివాస్ రెడ్డి, నియో స్కిన్ సెంటర్ యజమానులు పాల్గొన్నారు.



# దేవీ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

## ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్









**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** ముషీరాబాద్ డివిజన్, కావాడిగుడ లో జరుగుతున్నటువంటి దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రోజు ఉదయం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ 4 వ రోజు దుర్గ దేవి అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు,పెద్దలు, భక్తులు పాల్గొని ఈ యొక్క పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ దుర్గ దేవి నవరాత్రులలో ఆ దుర్గ మాత అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు

# ఉదారత చాటుకున్న భాగం ఫౌండేషన్ నిర్వాహకులు రాకేష్

## గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి 10 వేలు ఆర్థిక సాయం

**బోనకల్, నవ భూమి, అక్టోబర్ 06**: భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పోదిలం రోహిత్ కి గుండెలో రంధ్ర ఉండటంతో ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకున్నాడు. చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం సాయమందించేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే తడవుగా రోహిత్ ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భాగం రాకేష్ సేవ గుణాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు పేదలకు నిత్యవసరాల పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్న భాగం

# మేడ్చల్‌కు మెట్రోను విస్తరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- మెట్రోను విస్తరించక ఈ ప్రాంతంలో మంత్రులను తిరగనివ్వం
- మెట్రో సమితి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6:(నవభూమి ప్రతినిధి)** మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బృహత్ ప్రణాళికతో మహానగరాభివృద్ధగత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నగరానికి నలువైపులా మెట్రో విస్తరణ, ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో పెద్దలు కేసీఆర్ గారు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసి నగరానికి ఉత్తరం వైపున కొంపల్లి, మేడ్చల్ ప్రాంతాలతో పాటు తూముకుంట, శామీర్పేట్ ప్రాంతాలకు మెట్రో విస్తరణ పై సర్వే సంస్థలను ఎంపిక చేసి పనులను అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పక్కన పెట్టి ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి మెట్రో విస్తరణ ను చేపట్టాలని అనుకోవడం కుత్బుల్లాపూర్ ప్రజలనుఅవమానించడమే.

ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపి ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారు....

ఫోర్త్ సిటీ పేరుతో తన ఊహల నగరంగా సృష్టించి లేని నగరానికి మెట్రో విస్తరణ పేరుతో 8 వేల కోట్ల రూపాయలు ప్రతిపాదించడం వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపార ఆలోచన తప్పా ప్రజలకు ఎటువంటి మేలు జరగదు. ఫోర్త్ సిటీ పేరుతో ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్థ రాజకీయాల కోసం కాదు.ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్థ రాజకీయాల కోసం కాదు. ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ భూములను పోగుచేసి వ్యాపారం చేస్తూ తమ స్వార్థ రాజకీయాల కోసం కుత్బుల్లాపూర్, మేడ్చల్ ప్రజలను విస్మరిస్తున్నారు.ముఖ్యమంత్రి తన అనుభవరాహిత్యం, అసంబద్ధ నిర్ణయాలతో కోర్టులతో నిత్యం మొట్టి కాయలే...

చెరువుల పరిరక్షణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటుచేసిన హైడ్రా, మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇల్లా కూల్చివేత, ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి నిధుల కేటాయింపు వంటి నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నిర్ణయాల వెనుక ముఖ్యమంత్రి అనుభవ రాహిత్యం, అవగాహన లేమి స్పష్టంగా కనపడుతుంది. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతినిత్యం కోర్టులు మొట్టికాయలు వేస్తూనే ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ కు మెట్రోను ప్రతిపాదిస్తూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు సర్వే సంస్థలకు పనులు అప్ప చెప్పడం, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మేడ్చల్ మెట్రో పనులను విస్మరించడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. మాకు న్యాయబద్ధంగా రావాల్సిన మేడ్చల్ మెట్రో ను సాధించి తీరుతాం.మేడ్చల్ నుంచి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.ఉత్తర తెలంగాణకు నగరానికి కనెక్టివిటీగా ఉన్న జాతీయ రహదారి 44 లో మేడ్చల్ ప్రాంతం గుండా నిత్యం నిజామాబాద్, కరీంనగర్, ప్రాంతాలకు మంత్రులు ప్రయాణిస్తూ ఉంటారు. మేడ్చల్ కు మెట్రో ను విస్తరించకుంటే ఈ మార్గంలో ఏ ఒక్క మంత్రిని కూడా తిరగనివ్వం. అడ్డుకొని తీరుతాం.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





















# అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ నుండి హజ్ ,ఉమ్రా,యాత్ర ప్రారంభం

**శేరిలింగంపల్లి అక్టోబర్ నవభూమి–** హజ్ , ఉమ్రా యాత్ర వెళ్లే ప్రయాణికుల కోసం ఆల్ నిజాం టూర్స్ అండ్ ట్రావెల్స్ నుండి అతి తక్కువ ధరతోనే ప్రయాణికులు ప్రయాణించే వెసులుబాటును కల్పిస్తున్నట్లు ట్రావెల్స్ యజమాని ముహమ్మద్ ఫయాజ్ అలీ తెలిపారు. హజ్ మరియు ఉమ్రా గ్రూప్ మన్సబ్ ట్యాంక్ సేవలందిస్తున్న అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ మరియు ఉమ్రా గ్రూప్ శాఖను అల్హాజీ హఫీజ్ ముహమ్మద్ ఫయాజ్ అలీ ప్రారంభించారు. ఈరోజు మా శాఖ ఒకటి రాజేంద్రనగర్ ఉప్పరపల్లి లో శాఖ ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఖాన్ మేనేజర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఇప్పటివరకు కొన్ని వేల మందికి ఉమ్రా యాత్రను తీసుకొని వెళ్లి ప్రత్యేకంగా ప్రార్ధనలో చేయిస్తున్నామని, గత 30 సంవత్సరాల నుండి మా యొక్క ప్రత్యేకమైన సర్వీసుని అందిస్తున్నామని అన్నారు, ముస్లిం సోదరులకు హజ్ మరియు ఉమ్రా యాత్రలో ఎలాంటి సమస్యలు లేకుండా యాత్రకు తీసుకెళుతున్నామని అన్నారు, మన రాష్ట్రంలో ముస్లిం సోదరుల తో పాటు పక్క రాష్ట్రాల సంబంధించిన ముస్లిం సోదరులకు ను కూడా ఉమ్రాజ్ యాత్రకు ఆసక్తి



చూపుతున్నారు, ఆదివారం రోజున అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 178 సమీపంలో ఆల్ మీజాన్ టూర్స్ ఒక ఆఫీసును ప్రారంభించిన ఆఫీస్ మొహమ్మద్ ఫయాజ్ అలీ, హైదరాబాద్లో చుట్టుపక్క ప్రాంతాలు నివసిస్తున్న ముస్లిం సోదరులు ఉమ్రాకు పోవాలనుకుంటే ఇక్కడ ఆఫీస్ కొచ్చి సాంప్రదించాలని ఫయాజ్ అలీ కోరారు

# మైలార్ దేవ్ పల్లిలో లారీ బీభత్సం

## మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టిన లారీ: ఒకరి మృతి



**రాజేంద్రనగర్ అక్టోబర్ 06 (నవభూమి)** రాజేంద్రనగర్ నియోజక వర్గం లో మోటార్ సైకిల్ ను లారి డీ కొట్టడం తో ఒకరు మృతి చెందిన సంఘటం మైలార్ దేవుల పల్లి లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం మైలా ర్ దేవులపల్లి లో ఆదివారం అత్తాపూర్ కు చెందిన రాజు అతని మిత్రుడు మోటార్ సైకిల్ పై చాంద్రాయణ గుట్ట కు వెళుతుండగా దుర్గా నగర్ చౌరస్తా కు చేరుకోగానే ముందు వెళు తున్న మోటార్ సైకిల్ ను వెనుక లారి డీ కొట్టడం తో రాజు అక్కిడికి అక్కడే మృతి చెందగా మోటార్ సికిల్ పై వెనుక కుర్చున్న వ్యక్తి తీవ్ర గాయాలు కాగా హుటా హుటి న ఆసుపత్రి కి తరలించడం జరిగిందని తెలిపారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం అనీ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలీ

## మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన పలువురు కాలనీవాసులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ పరిధిలో అక్కడక్కడ వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో, దానిని పునరుద్ధరించాలని కోరుతూ పద్మనగర్ పేస్ - 2 కాలనికి చెందిన పలువురు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అన్ని అనుమతులు, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం పట్ల ఇబ్బందులు పడుతున్నామని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతానని, యథాతథంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని వారికి ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి లింగం గౌడ్, దుర్గా రావ్, ఓబుల్ రెడ్డి, క్రిష్ణా రెడ్డి, అప్పా రావ్, రాజేష్, సత్యనారాయణ, బ్రహ్మ, నవీన్, రవీందర్ రెడ్డి, రాఘవులు, రామారావ్, సత్యం, హర్ష, రంగారావు, కృష్ణ మూర్తి, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకన్న, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో మహా అన్నదాన కార్యక్రమం

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 6:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి బొడ్రాయి సెంటర్ దుర్గాదేవి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లింగం ప్రభాకర్- సుగుణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లింగం ప్రభాకర్ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వనరులు సమకూరుస్తూ దుర్గాదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు. తన కుమారుడు లింగం స్టాలిన్ విదేశాల్లో ఉన్న ప్రతి నవరాత్రోత్సవాలకు స్వగ్రామం పందిళ్ళపల్లి వచ్చి తన తండ్రి పేరును అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. పందిళ్ళపల్లి గ్రామం కుల, మతాలకు అతీతమని సోదర భావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, లింగం రాంబాబు, లింగం వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు, లింగం కోటేశ్వరరావు లింగం స్టాలిన్, నంబూరు జనార్దన్ రావు, ఎడ్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానమే సమ సమాజం నిర్మాణానికి పునాది

## ■ సీనియర్ అంబేద్కర్ వాది స్వర్ణ జాకబ్

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , అక్టోబర్ 6:** అంబేద్కర్ ఆలోచన విధానమే సమ సమాజ నిర్మాణానికి పునాది లాంటిదని సీనియర్ అంబేద్కర్ వాది మల్కాజ్గిరి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ జాకబ్ చెప్పారు . ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహానికి 83 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు ఆస శ్రీరాముల తో కలిసి జ్ఞానమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు . అంబేద్కర్ ఆలోచన విధానమే భారతదేశంలోని సమ సమాజ నిర్మాణానికి పునాదిరాయని రాజ్యాంగంలోని హక్కులను ప్రజలకు తెలియ పరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అందుకే సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. నేడు యువతరానికి భారతదేశంలోని అసమానతుల పైన అన్ని అంశాల పైన సమగ్రంగా తెలియపరచవలస బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు .

**ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్‌లో**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, గద్దర్ అభిమానుల సంఘాల ఆధ్వర్యంలో దళితరత్న గంపల రాజయ్య ఆధ్వర్యంలో 68 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో సభా అధ్యక్షులు దళితరత్నా జి .రాజయ్య మాట్లాడుతూ మహనీయులు చేసినటువంటి ఎన్నో సేవల గురించి వారు గుర్తుచేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కోశాధికారి డప్పు ఆనంద్, జాయింట్ సెక్రటరీ ఆర్.బాలరాజ్, ఎం.సురేష్, కే.పి.రామచందర్, సెక్రటరీ రామకృష్ణ, ఐలయ్య, కె .శ్రీనివాస్,నాగరాజు బ్రహ్మచారి దేవదాస్ పాల్గొన్నారు.

**యాప్రాల్‌లో**

యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 38 వ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాల కార్యక్రమము విజయవంతముగా సాగింది ఈ కార్యక్రమములో స్టీరింగ్ కమిటీ సభ్యులు వై నర్సింగ్ రావు, వై పి నరసింహ డి వై, కృష్ణ, ఆలూరి రామచందర్, అధ్యక్షులు చిర్ర మహేష్ కుమార్, ట్రెజరర్ కే బాలయ్య, రాచ రవి, ఎం యాదగిరి, ఆలూరి సూర్య కుమార్, డాక్టర్ శివరామకృష్ణ, గాలం కృష్ణ, ఎం నర్సింగరావు రాము, మున్నగు వారు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

**కౌకూర్‌లో**

మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకుర్ గ్రామంలో జై భీమ్ సేన వైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 37వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళ అంబేద్కర్ నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యవతి. గొంతు లక్ష్మీబాయి. హెచ్ మంగా. జి నాగమణి .దళితరత్న పోతరాజు శ్రీనివాస్. ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల్ నరసింహ. ట్రెజరర్ బొగ్గుల రవీంద్రనాథ్. మేకల రమేష్. బి కే శర్మ. పి ఎస్ దత్తాస్వరూప్. మొదలగువారు పాల్గొని సమిష్టి భాగస్వామ్యం వహించినప్పుడే హక్కులను సాధించుకునే అవకాశం ఉంటుంది అని స్పష్టం చేశారు.

**బొల్లారంలో**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 8వ వార్డు బొల్లారంలో మహనీయుల విగ్రహాలకు దళిత సంఘాల సీనియర్ నాయకుడు సీఎం యాదగిరి రెండవ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు . విశ్వకర్మ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు , భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలదండ వేసి నివాళులర్పించారు ...













# సంగీత్ నగర్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తెల్ల హరికృష్ణ



**కూకట్పల్లి, అక్టోబర్ 06, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం కూకట్ పల్లి, సంగీత్ నగర్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ భక్త మండలి, కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రావణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం కుంకుమార్చన, మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు చేసిన మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు





**కూకట్ పల్లి, అక్టోబర్ 06, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ లోని నల్ల పోచమ్మ ఆలయం, వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ నందు అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని, అమ్మవారికి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేస్ యాప్ అటెండెన్స్‌ను తొలిగించాలి, బి.ఎన్. ఆర్

**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 6:** మెడికల్ మరియు ఆరోగ్య సిబ్బందికి పేస్ యాప్ అటెండెన్స్ ను తక్షణమే తొలిగించాల్సిందిగా స్టేట్ జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ 1 బి. నాగేశ్వరావు హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ కు ఆదివారం మెమోరాండంను అందజేశారు. లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన నాయక్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పోలమ్మ, బషీరుద్దీన్, సుగుణ దేవి, నిర్మల, పొట్టమ్మ, బేగ్, కుమారి నాగమణి పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమంలో ముదిరాజులు, కీలక పాత్ర పోషించాలి

- జాతీయ ప్రధాని కార్యదర్శి కాసానీ విరేశ్,
- విద్య-ఉపాధి, ఆరోగ్యం, రాజ్యాధికారం ..మన నినాదం కావాలి

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 6: (నవభూమి ప్రతినిధి)** రాబోయే ఎన్నికల్లో ముదిరాజులు విజయదుందుభి మోగించాలి పార్టీలకతీతంగా సబ్బండ వర్గాల అభ్యర్థులనే గెలిపించుకోవాలి రాజకీయంగా ఎదిగినప్పుడే ముదిరాజుల హక్కులు సాధించబడుతాయి పార్టీలు ఏమైనా ..ఏదైనా మన ముదిరాజుల ఎజెండా ఒక్కటై ఉండాలి గ్రామస్థాయి నుంచి బలోపేతం అవుదాం..రాజ్యాధికారం చేపడుదాం ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకుల సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని ముదిరాజ్ వీరేశ్ వెల్లడించరు.-వివేక వంతులు గతాన్ని వదిలిపెట్టి భవిష్యత్తును అందంగా మార్చుకోవాలని చూస్తారని ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ స్పష్టం చేశారు..స్థానిక సంస్థలకు వెళ్ళే ముందు కులగణన చేస్తామని ప్రస్తుత సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలో గల చాయా ఇన్ బంక్వెట్ హాల్ లో వికారాబాద్ జిల్లా ముదిరాజ్ మాహాసభ ముఖ్య నాయకుల సమావేశం ఆ సంఘం అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్య-ఉపాధి, ఆరోగ్యం, రాజ్యాధికారం అనే మూడు అంశాలతో ముదిరాజులు ముందుకు సాగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు..సంస్థాగత ఎన్నికల్లో మనదే పై చేయి కావాలి :-స్థానిక నేతలు ఇంచార్జీలు ప్రతి గ్రామ ,బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పకడ్బందీగా కార్యాచరణను రూపొందించుకోవాలని కాసాని వీరేశ్ సూచించారు. ముదిరాజుల రాజ్యాధికార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు... ముదిరాజులు అడుక్కునే స్థితికి దిగజారకుండా.. వ్యవస్థలను శాసించగలిగే స్థితికి ఎదగాలన్నదే తన ఆకాంక్షగా వీరేశ్ చెప్పుకొచ్చారు. మనలో మనకు ఐక్యత లోపించడం కారణంగా.. మరో వ్యక్తి కి అధికారం కట్టబెట్టి మనం అన్ని రకాల హక్కులను,అవకాశాలనుపోగొట్టుకుంటున్నామని అన్నారు..పార్టీలు ఏమైనా ..ఏదైనా మన ముదిరాజుల ఎజెండా ఒక్కటే ఉండాలి :- రాజకీయంగా ఎదగాలనుకునే ముదిరాజులను మనం వెన్నుతట్టి ప్రోత్సహించుకోవాలని కాసాని వీరేశ్ ముదిరాజ్ సమావేశంలో నాయకులకు సూచించారు..మనం కలిసి ఉన్నాం కానీ ఒక్కటిగా లేమని చాలామంది విమర్శిస్తున్నారని ..ఆ మాటలను విన్నపుడు బాధగా అనిపిస్తుందని వీరేశ్ అన్నారు..ఇప్పటికైనా మనమంతా కలిసి ఒకటై మన జాతిని ..జాతి గౌరావాన్ని ..ఔన్నత్యాన్ని చాటుదామని అన్నారు. కింది స్థాయి నుండి ముదిరాజ్ లీడర్ గా ఎదిగేందుకు మనమే ఒకరినొకరం సహకరించుకోవాలని అన్నారు . ముదిరాజ్ జాతి ఎదిగేందుకు హక్కులు సాధించడానికి చదువుకున్న యువత ,పెద్దల సహకారం పరస్పరం ఉంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కామారెడ్డి లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి :-ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డి లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,జీఓ .ఎం.ఎస్.నం/15 ను అమలు చేయాలనీ కాసాని వీరేశ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు..కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో అప్పటి పీసీసీ చీఫ్ , నేడు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి బిసి డిక్లరేషన్ చేసినప్పుడు ముదిరాజులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకోవాలని ముదిరాజు మహాసభ వేదికగా వీరేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా జిల్లాలోని నియోజక వర్గాల్లో ముదిరాజ్ భవన నిర్మాణాలకు ఇంఛార్జులు కృషి చేయాలనీ కోరారు..నియోజక వర్గాల్లో ముదిరాజ్ భవన నిర్మాణాలు ఏర్పాటు చేసుకుంటే మనకంటూ ఒక వేదిక ఏర్పాటవుతుందని ..మనం సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవడనికి ..ఆలోచనలు పంచుకోవడానికి మనమంతా ఒకరినొకరం సహరికించుకోవడాని అవకాశం ఏర్పడుతుందని వీరేశ్ అన్నారు ..ఈ సమావేశం అనంతరం సంఘానికి సేవలందించిన పలువురు ముదిరాజ్ సంఘం పెద్దలను, నాయకులను వీరేశ్ సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కాసాని వీరేష్ ముదిరాజును వికారాబాద్ జిల్లా నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ,పరిగి, తాండూర్ వికారాబాద్ నియోజక వర్గాల ముఖ్య నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.



# పీజేఆర్ స్టేడియంలో బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మ ఆడిన కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్
- శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు



**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 6:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే పూవుల పండుగ అయిన బతుకమ్మ సంబురాలు చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. హఫీజ్ పేట కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్, శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేసి వైభవంగా నిర్వహించారు. వందలాది మంది మహిళలు బతుకమ్మ పాటలకు చేయి కలుపుతూ కోలాటం ఆడారు. ఈ బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఉత్తమ బతుకమ్మ, లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, సైబరాబాద్ షీ టీం ఇన్స్పెక్టర్ సునీత, కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ బతుకమ్మ సంబురాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# భాగ్యరథి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6:(నవభూమి ప్రతినిధి)** చిం,తల్ లోని భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఐదవ రోజున బతుకమ్మవేడుకలనుజరుపుకున్నారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిఅలరించారు. ఆటపాటలతో సాంప్రదాయ వేషాధారణతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ గౌరీదేవిని పూజించారు.విద్యార్థులు బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరినొకరు తాము తెచ్చుకున్న సద్దులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్. వెంకట్ రెడ్డి, సిహెచ్.గోవిందరెడ్డి, జి.రమేష్ బాబు, కె. రామకృష్ణ ,ఎన్.జై శంకర్ గౌడ్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు









# బజరంగ్ దళ్ ఆయుధ పూజ

**రుద్రంపూర్ అక్టోబర్ 6 నవభూమి:** చుంచుపల్లి ప్రకాండలోని తిలక్ నగర్‌లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజలో విశేషమైన వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుధ పూజ యొక్క ప్రత్యేకతను గురించి మాట్లాడటానికి బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్ మరియు విశ్వహిందూ పరిషత్ చుంచుపల్లి ప్రఖండ కార్యదర్శి పులికంటి వెంకటేశ్వర్లు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సహాయ సంయోజక కూషణ సాగర్, చుంచుపల్లి ప్రకాండ సంయోజక సీరా మహేష్, తదితర కార్యకర్తలు అయిన రితీష్, అజయ్, సాయి కిరణ్, పవన్, మిట్టు, సురేష్, హర్షు, ప్రశాంత్, వినయ్, అరుణ్, పారిష్, నిఖిల్, బాల్‌రాజ్, ప్రేమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాంఘిక మరియు సాంస్కృతిక సాంద్రతను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంటూ, భక్తులు ఆకాంక్షలను వ్యక్తం చేశారు.

# ప్యారాడైజ్ టు- సుచిత్ర మేడ్చల్ వరకు మెట్రోను విస్తరించాలి: ఎంపి ఈటల రాజేందర్









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం గాంధీ విగ్రహం వద్ద మేడ్చల్ మెట్రో సాధన సమితి వారి ఆధ్వర్యంలో పారడైజ్ – సుచిత్ర – మేడ్చల్ వరకు మెట్రో కావాలని నిర్వహించిన మాకు కావాలి మెట్రో – వీ డిమాండ్ మేడ్చల్ మెట్రో అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని మెట్రో సాధనలో వారికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో డా.ఎస్ మల్లారెడ్డి,మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,మైపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మాణిక్ రెడ్డి,రాజి రెడ్డి,గిరివర్ధన్ రెడ్డి,శేఖర్ యాదవ్,కట్ట కుమార్,పులి బలరాం, పత్తిసతీష్, జె.రాజు, రాజు, చక్రి, అరవింద్, ఎశ్వంత్, సతీష్,వెంకు, నార్లకంటి దుర్గయ్య,నార్లకంటిప్రతాప్,కృష్ణ,సాయిలు,చిత్తారీ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఓ దివ్యాంగుడు అభిమానంతో పెళ్లి కారు పై బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా ఫోటో

## గల్ల సత్యనారాయణపై తన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు

**బోనకల్, నవభూమి, అక్టోబర్ 06:** మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన ఓ దివ్యాంగుడు బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పై తనకు ఉన్న ప్రేమాభిమానాలను తన పెళ్లి కార్డులో వినూత్నంగా చూపించాడు. తన అభిమాన నాయకుడు విలువలకు, మంచితనానికి మారుపేరైన బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ఫోటోలు తన పెళ్లి కార్డు ప ముద్రించాడు. దివ్యాంగుడు తాళ్లూరి కిరణ్ మాట్లాడుతూ..... ఖమ్మం జిల్లాలో నాలాంటి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలబడి దివ్యాంగులకు ఎంతోమందికి మేలు చేసే నిత్య కృషివలుడు, ప్రతినిత్యం ప్రజల సమస్యల మీద పోరాడుతూ బడుగు బలహీన వర్గాల సమస్యల పైన ఎన్నో పోరాటాలు చేసి ఏ సమస్య వచ్చిన నేనున్నానని చెప్పేసి మాకు ధైర్యం తెలిపిన మహా నాయకుడు బిజెపి జిల్లా అధ్యక్షులు గల్ల

# రావిరాల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను - శ్రీరాములు అందెల

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అందెల శ్రీరాములు

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల గ్రామంలో 402 మరియు 403 బూత్ లలో స్థానిక కౌన్సిలర్ మరియు శక్తి కేంద్రం ఇంచార్జ్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ రావిరాల గ్రామంలో 2018 సంవత్సరంలో జరిగినటువంటి ఎమ్మెల్యే ఎలక్షన్లప్పటినుండి నేటి 2024 పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రతి ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణమైన మెజారిటీ ఇచ్చినందుకు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని వారందరినీ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా సభ్యత్వ నమోదు ద్వారా చేర్పించాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బూత్ అధ్యక్షులు లింగం రాజ్ కుమార్, ఉప్పునూతల యాదగిరి, గున్నాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు











# జన చైతన్య సమితి స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కీ. శే.బర్ల పద్మమ్మ జ్ఞాపకార్థం ఆడపడుచులకు ముగ్గుల పోటీలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ మున్సిపల్ లోని గురుకుల్ మైదానంలో జన చైతన్య సమితి స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కీ. శే.బర్ల పద్మమ్మ జ్ఞాపకార్థ%శీ% ఆదివారం రోజున ఆడపడుచులకు ముగ్గుల పోటీలు అలాగే ఉచిత మెహిందీ, వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మున్సిపల్ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావ్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, ఈ డబ్ల్యూ ఎస్ కాలని అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు, కార్యదర్శి శశి దరన్, అబ్బసాని పొనయ్య యాదవ్, రాజబోయిన రాంచందర్ యాదవ్, జె సి ఎస్ ఎస్ ప్రధాన కార్యదర్శి సారా శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాత్రి సురేష్ , నాగభూషణం, దంతూరి గోపాల్ గౌడ్, నందగోపాల్, పి. రమేష్, సుధాకర్ గౌడ్, సాయిరాం, వంశీ, తదితరులు పాల్గొన్నారు.







# శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో పాల్గొన్న ఎమెల్సీ శంభీపూర్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6: నవభూమి (ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి కౌసల్య కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా శ్రీ వెంకట శివ శ్రీరామ ఆంజనేయ లలిత అమ్మవారి ఆలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ గారు ఏర్పాటు చేసిన దుర్గా దేవి అమ్మవారిని సందర్శించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వార్లకు అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్, బౌరంపేట్ పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కార్పొరేటర్ బాలాజీ నాయక్, నిజాంపేట బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు చందు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6: (నవభూమి ప్రతినిధి),** మెయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,స్థానిక డివిజన్ వాసులతో కలిసి 14వ డివిజన్ పరిధిలోని ఆచారి కుంట చెరువు వద్ద సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన దేవీ నవరాత్రులు ఉత్సవ వేడుకలలో భాగంగా దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్,సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మల్లంపేట్ రోడ్డును పట్టించుకోని ప్రజాప్రతినిధులు -అధికారులు

## మల్లంపేట్‌కు ఎంతో కావాలి-కావాలి ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు కావాలి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్6: (నవభూమి ప్రతినిధి)** గ్రామంలో ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు కావాలని గత కొద్ది రోజుల నుండి ఎమ్మెల్యే ను కోరడం జరిగింది హెచ్ఎండిఏ కమిషనర్ నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ను కోరడం జరిగింది మల్లంపేట గ్రామంలో ఎగ్జిట్ రావడం వలన మల్లంపేట గ్రామంలో దాదాపు 20 నుండి 30 వేల జనాభా ఉండడం వలన నిజాంపేట్ బాచుపల్లి ప్రగతి నగర్ మియాపూర్ జేఎన్టీయూ జెపి నగర్ ఉడమయిర్ కాలనీ ఎన్కౌంటింగ్ ఇంద్ర నగర్ కాలనీ రాజీవ్ గాంధీ కాలనీ మల్లంపేట్ ఎగ్జిట్ ఫోర్ ఏ నుండి ప్రతి కాలనీలకు వెళ్లే దారి మల్లంపేటలో ఒకటే దారి ఉండడం వలన ప్రజలందరికీ చాలా ఇబ్బంది అవుతున్నది మరియు స్కూల్ వెళ్లే స్టూడెంట్ కు ఉదయాన ట్రాఫిక్ వాళ్ళ సరైన సమయానికి చేరలేకపోతున్నారు అదేవిధంగా హాస్పటల్ వెళ్లాలని అంబులెన్స్ లోకి ట్రాఫిక్ జామ్ కావడం వలన చాలామందికి ఇబ్బంది జరుగుతుంది అయ్యా ఎమ్మెల్యే మా మల్లంపేట గ్రామానికి ఒక ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు ఉంది అది మ్యాప్ లో ఉంది ప్రణీత్ ఆంటీల అనే ఒక వెంచర్ గూడా అడ్డం కట్టడం వలన అందరికీ ఇబ్బంది అవుతుంది కానీ మీరు మేడ్చల్ మెట్రో కావాలని అడగడం చాలా మంచిది కానీ మల్లంపేటలో ఇంత మందికి ఇబ్బంది పడుతున్నారు కానీ మీరు ఓల్డ్ హైదరాబాదు రోడ్డు కావాలని ఎందుకు అడగడం లేదు ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు వేయించినట్లయితే మల్లంపేట గ్రామ ప్రజలందర తరపున కోరుకుంటున్నాము దయచేసి మా మల్లంపేట గ్రామం నుండి మీరు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలవడం జరిగింది. రోడ్డు చేయించగలరని కోరుచున్నాము ఇట్లు నెంబర్ ఆంజనేయులు మాజీ వార్డ్ మెంబర్ మల్లంపేట గ్రామం కావాలి కావాలి ఓల్డ్ హైదరాబాదు రోడ్డు కావాలి. కావాలి. ఓల్డ్ హైదరాబాదు రోడ్డు కావాలి







# సారపాకలో ఈఎస్ఐకి శాశ్వత బిల్డింగ్ నిర్మించాలి

**బూర్గంపాడు అక్టోబర్ 6 నవభూమి:** బూర్గంపహాడ్ మండల పరిధిలో ఆదివారం సారపాక లో ఈఎస్ఐ ఆసుపత్రి ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి %d%శిక్షణ మరియు ఫ్యాక్టరీల ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్. ఈ సందర్భముగా ఐ న్ టీ యూ సి, టీ ఎన్ టీ యూ సి మిత్రపక్షాల నాయకులు యారం పిచ్చిరెడ్డి, గొనె రామారావు, కనకమేడలా హరి ప్రసాద్ లు మర్యాదపుర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సారపాకలో ఈఎస్ఐ ఆసుపత్రిలో కనీస అవసరాల గురించి, సారపాక ఈఎస్ఐ పరిధిలో దాదాపు 30 వేలకు పైన కార్మికులు ఆధారపడి ఉన్నారని, సారపాకలో ఈఎస్ఐ కి శాశ్వత బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని, పూర్తి స్థాయిలో 24 గంటలు వైద్య సేవలు అందే విధంగా డాక్టర్స్ ఉంచాలని, అలాగే అంబులెన్స్ సౌకర్యము కల్పించాలని, భద్రాచలంలో ప్రముఖ ఆసుపత్రులకు అనుసంధానం చేయలని కోరారు

## చందానగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

- బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా ప్రతిష్ఠ
- సుప్రజ గ్రూప్ తూడి సుభాష్ ఆధ్వర్యంలో అన్నదానం
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 6:** శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు చందానగర్ లో వైభవంగా కొనసాగుతున్నాయి. బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న అమ్మవారి మండప ప్రతిష్టాపన ప్రారంభించి 25 ఏళ్లు అయిన సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. ఆదివారం అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సుప్రజ గ్రూప్ అధినేత తూడి సుభాష్ ఆధ్వర్యంలో అన్న సమారాధన గావించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో సుప్రజ గ్రూప్ చైర్మన్ తూడి ప్రవీణ్, కెఎస్ బేకర్స్ అధినేత కట్ల సందీప్ రెడ్డి, పులిపాటి ధీరజ్ కుమార్, కట్ల శేఖర్ రెడ్డి, గంగిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంవి ప్రసాద్, బజరంగ్ యూత్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## అమ్మవారి దయ అందరిపై ఉండాలి: కార్పొరేటర్ కొలుకుల జగన్





**కుత్బుల్లాపూర్ ,అక్టోబర్ 06, (నవభూమి ప్రతినిధి) :** దేవి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ ఆదివారం డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్, సంజయ్ పురి కాలనీ, దేవమ్మ బస్తి, మైసమ్మ నగర్ ఆయా బస్తీలలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ కుల ,మత ,రాజకీయాలకు అతీతంగా వేడుకలను జరుపుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు సామరస్యంగా వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. మల్లేష్ గౌడ్. విట్టల్ ముదిరాజ్. గణేష్. విటల్. మహేష్. సతీష్. గిరి. మనోజ్. కిరణ్ చారి. కిషోర్. రాజు. మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు

# వారం గడవక ముందే మహిళ హత్య
# కేసును ఛేదించిన కూకట్ పల్లి పోలీస్‌లు

- వెండి ఆభరణాల విషయంలో ఇద్దరి మహిళల మధ్య తలఎత్తిన గొడవ హత్యకు దారి తీసింది
- హత్య చేసిన నిందితురాలిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు







**కూకట్ పల్లి, అక్టోబర్ 06, (నవభూమి ప్రతినిధి) :** ఓ మహిళ ను హత్య చేసి నిర్జీవ ప్రాంతంలో పడవేయగా.. వారం గడవకముందే ఆ హత్య కేసును కూకట్ పల్లి పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా చేదించారు. వెండి ఆభరణాల విషయంలో ఇద్దరి మహిళల మధ్య తల ఎత్తిన గొడవ హత్యకు దారి తీసింది. నిందితురాలని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, అదనపు డిసిపి సత్యనారాయణ, ఏసిపి శ్రీనివాసరావు లతో కలిసి హత్య ఘటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. భాగ్యనగర్ కాలనీలో నివసిస్తున్న ప్రియాంక(20) అనే మహిళ వ్యభిచార వృత్తి చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. కాగా ఇదే వృత్తిలో ఉన్న మంజుల ఎల్లంబండా ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో నివసిస్తుంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడడంతో ప్రియాంక తన దగ్గర ఉన్న బంగారు చెవి పోగులు, వెండి ఆభరణాలను మంజుల దగ్గర దాచి పెట్టింది. గత నెల 30 వ తేదీన తన బంగారు వెండి వస్తువులు ఇవ్వాలని మంజులను కోరగా, అందుకు ఆమె నిరాకరించింది. దీంతో ప్రియాంక తనకు తెలిసిన వారిని తీసుకొచ్చి మంజులను గట్టిగా బెదిరించగా, తన ఆభరణాలను తిరిగి ఇచ్చింది. అయితే ప్రియాంకతో ఎప్పటికైనా తనకు ప్రాణ భయం ఉందని తలచి, మంజుల ప్రియాంకను తన ఇంటికి పిలిపించుకొని ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. అనంతరం పథకం ప్రకారం ఎక్కువ మద్యం తాగించిన ప్రియాంకను స్కూటీ పైన కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లోద అపార్ట్మెంట్ ముందు ఉన్న, ఉదాసీన్ మట్ ఖాళీ స్థలం కు తీసుకుపోయారు. అనంతరం ఒక్కసారిగా దాడి చేసి తన వెంట తెచ్చుకున్న బ్లేడుతో గొంతు కోసి హత్య చేశారు. అత్యా నేరం తన మీద పడకుండా..ప్రియాంకను అత్యాచారం చేసి, హత్య చేశారని నమ్మించడానికి ప్రియాంక ఒంటిపై ఉన్న బట్టలను తొలగించారు. యోని పై భాగంలో ఉన్న డ్రాయర్ ను కట్ చేశారు. చనిపోయిన ప్రియాంకను అక్కడ వదిలేసి వెళ్లిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానం వచ్చిన మంజులను అదుపులోకి తీసుకొని విచారించారు. నేరం అంగీకరించిన మంజులను పోలీసులు రిమాండ్ కు తరలించినట్టు డిసిపి సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి సిఐ ముత్తు, ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. హత్య కేసు లో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందికి డిసిపి చేతుల మీదుగా రివార్డును ప్రకటించారు.

# లంకాసాగర్ పిహెచ్‌సిని సందర్శించిన హెల్త్ డైరెక్టర్.!





**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 6:** లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ బి. రవీందర్ నాయక్ సందర్శించారు. రోజువారి అవుట్ పేషెంట్ (ఓపి) మరియు ఇన్ పేషెంట్ (ఐపి) సేవల గురించి ఆరా తీశారు. ల్యాబ్‌లో జరుగుతున్న రక్త పరీక్షలు మరియు డ్రగ్ స్టోర్‌లో మందుల నిల్వ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఐ పి లో చేరిన రోగుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా గర్భిణి నమోదు లలో జిల్లా లో ప్రథమ స్థానంలో ఉన్నందుకు సిబ్బంది ని అభినందించారు. అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ ను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆశాలు, ఏఎన్ఎమ్స్ మరియు పర్యవేక్షణ సిబ్బందితో ఫీల్డ్ స్థాయి ఆరోగ్య కార్యక్రమాల గురించి చర్చించారు. ఆసుపత్రిలోని ఔషధ మరియు పూల ఉద్యానవనాన్ని పరిశీలించి, ఆరోగ్య సిబ్బందిని మెచ్చుకున్నారు. లంకాసాగర్ పిహెచ్సీకి ఎన్‌క్వాస్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డి ఎం హెచ్ ఓ సుబ్బారావు , కల్లూరు డివిజన్ డిప్యూటీడి ఎం హెచ్ ఓ సీతారాం , లంకాసాగర్ పి హెచ్ సి డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సౌమ్య, పూలమ్మ, సుగుణ, హెచ్ సి ఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వాసు, సూపర్ వైజర్ నాగేశ్వరావు ,పొట్టమ్మ, నిర్మల, బషీరుద్దీన్, ఏ ఎన్ ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం విస్మరిస్తే రాష్ట్రం వెనుకబాటే..!

**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 5:** అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వెనుకబాటు గురవుతుందని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు చలమల విట్టల్ రావు అన్నారు ఆదివారం ఉప్పల చిలక గ్రామంలో శాఖ మహాసభ మామిళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో విట్టల్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో సంక్షేమం విస్మరిస్తే ఆ సమానతలు పెరిగి సమాజంలో అలజడలు జరుగుతాయన్నారు అభివృద్ధి లేకుంటే సంక్షేమానికి నిధులు కొరత ఉంటుందన్నారు రెండింటిని సమానంగా నిర్వర్తిస్తూ పాలన సాగాలన్నారు అది సిపిఐ ఎం కేరళలో సుసాధ్యం చేస్తుందని కొనియాడారు పాలకులకు ప్రజలు పోరాటాలతోనే చురకలు వేయాలన్నారు కమ్యూనిస్టులు పాలకుల లోపాలను ఎత్తిచూపి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చేస్తామన్నారు ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమల్లో జాప్యం జరుగుతుందని దీంతో ప్రజలు అసహనం పెరిగి పోరాటాలకు దారి తీస్తుందని హెచ్చరించారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీని గత ప్రభుత్వం సాగదీసి తగిన మూల్యం చెల్లించుకుందని ఆ తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని సూచించారు రైతులకు రుణమాఫీ రైతు భరోసా విడుదల చేయాలని కొత్త రేషన్ కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలను త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మహతి ఆర్ట్ థియేటర్స్ హైదరాబాద్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నాట్య కళాకారిణి పీటీరు ధృతి హసిన్ నాట్య ప్రదర్శన

**ఖైరతాబాద్ అక్టోబరు 6 (నవభూమి ప్రతినిధి)** త్రిమహతి ఆర్ట్ థియేటర్స్ హైదరాబాద్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగానాట్య కళాకారిణి పీటీరు ధృతి హాసిన్ నాట్య ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి వారి గురువు ఐనా శ్రీ లక్ష్మీ సౌజన్య కు కళాతేజస్వి" అవార్డు ప్రదానంతెలంగాణ సారస్వత పరిషత్, బొగ్గులకుంట, ఆబిడ్స్, హైదరాబాద్ నందు కన్నుల పండుగగా జరిగింది ఆర్గనైజర్ జె.వి. రాజేష్ , దైవీజ్ఞ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అవార్డుల కి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా హాసన్ మాట్లాడుతూ మేము భరత నాట్యం నేర్చుకొనే ప్రక్రియలో మా గురువు సౌజన్య మా తల్లిదండ్రులు మా మీద చూపించిన ఆదరాభిమానాలు వల్ల మేము ఈ ప్రోగ్రాం చెయ్యగలిగామని చెప్పారు.











# పోలీసు సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

## కూకట్ పల్లి ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావు

## ఒక్కొక్కరికి రూ.17,000 విలువ చేసే పరీక్షలు ఉచిత పరీక్షలు

## వివిధ పోలీస్ స్టేషన్ల నుండి 550 మంది పోలీసు సిబ్బంది హాజరు

## వైద్య సేవలో పాల్గొన్న హాస్పిటల్ పూర్తిస్థాయి డాక్టర్ల బృందం







**కూకట్ పల్లి, అక్టోబర్ 06, (నవభూమి ప్రతినిధి):** పోలీసు సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రాందేవ్ రావు ఆసుపత్రి ముందుండడం అభినందనీయమని కూకట్ పల్లి ఏసిపి కాపు గటి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రి లో బాలనగర్ డివిజన్ లోని పన్నెండు పోలీసు స్టేషన్ లోగల పోలీసు సిబ్బందికి యాన్యువల్ హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలానగర్, కూకట్ పల్లి, కె.పి.హెచ్.బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూకట్ పల్లి, జీడి మెట్ల, కే పి హెచ్ బి, బాలానగర్ స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ మొదలుకొని కానిస్టేబుల్స్ వరకు ఉన్న అన్ని విభాగాల వారికి ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. సి బి పి, సి యూ ఇ, ఎఫ్ బి ఎస్, పి ఎల్ బి ఎస్, హెచ్ బి ఏ 1సి,టి3,టీ4, టీ ఎస్ హెచ్, ఎల్ ఆఫ్ టీ, లిపిడ్ ప్రొఫైల్, ఆర్ ఎఫ్ టీ, యు ఎస్ జి అబ్డొమెన్, పాప్ స్మియర్ ఫర్ ఫీమేల్ ,పాప్ సమీర్ ఫర్ మేల్స్,డయాబెటిక్ న్యూరోపతి, బి ఎం ఐ, ఈ సి జి, చెస్ట్ ఎక్స్రే ,2డి ఎకో, ఫైబ్రో స్కాన్, బయో తీసియో మీటర్, కంటి పరీక్షలు, బోన్ మినరల్ డెన్సిటీ, బి ఎం ఐ, న్యూట్రిషనల్ అసెస్మెంట్ వంటి పలు పరీక్షలు నిర్వహించారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక్కొక్కరికి రూ. 17,000 ల విలువ చేసే పరీక్షలు ఉచితం గా 550 మంది పోలీసు సిబ్బందికి నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ని శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజం యొక్క భద్రతకై పోలీసు శాఖ వారు అహర్నిశలు శ్రమిస్తారని, అటువంటి పోలీసు శాఖ వారి ఆరోగ్య భద్రత కోసమై ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు తమ సేవలను అందించడంలో రాందేవ్ రావు హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ..కరోనా సమయంలో పోలీసు శాఖ వారు ఈ సమాజానికి చేసిన సేవ చిరస్మరణీయమనీ, సమాజంలోని ఏ పౌరునికి ఎటువంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ వారినే అన్నారు. సమస్యను పరిష్కరించడంలో ఎన్ని అవాంతరాలు, కష్టనష్టాలు ఎదురైనా కూడా సమస్యను పరిష్కరించడమే అంతిమ ధ్యేయంగా పోరాడే అంత గొప్ప పోలీసు శాఖ వారికి, ఈ రోజున ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయడం అనేది ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయం అని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు ఇచ్చినందుకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు కీ, బాలానగర్ ఏసిపి హనుమంతరావు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏసీబీ హనుమంతరావు ఈ మెగా వైద్య శిబిరం పర్యవేక్షించి సమాజానికి ఇంత మంచి ఆరోగ్య సేవలను అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కె. ముత్తు, కెపిహెచ్ బి ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, అల్లాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కే. క్రాంతి కుమార్, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, బాలానగర్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ కుమార్, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు రాందేవ్ హాస్పిటల్లో ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో రాందేవ్ రావ్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ డ్యూటీ డాక్టర్స్ నర్సులు, అడ్మిన్ మేనేజర్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా జరిగింది. సాయంత్రం 6 గంటలకు డీసీపీ సురేష్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ చేతుల మీదగా ఈ వైద్య శిబిరాన్ని ముగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఎంతగానో ఉపయోగపడే ఇటువంటి వైద్య శిబిరాన్ని రాందేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యం నిర్వహించడం ఎంతగానో స్ఫూర్తిదాయకమని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మెగా వైద్య శిబిరం రాందేవ్ రావ్ హాస్పిటల్లో నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయమని హాస్పిటల్ యాజమాన్యమైన విక్రమ్ దేవ్ రావ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈవో డాక్టర్ యోబు, డ్యూటీ డాక్టర్స్ డాక్టర్ జుబైర్, డాక్టర్ అలీ, డాక్టర్ అనూష, డాక్టర్ మణి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ రేవతి, డాక్టర్ ఎం శ్రావణి, అడ్మిన్ మేనేజర్లు రమాదేవి, ప్రదీప్, క్రాంతి కుమార్, సురేష్ రాజు, భారతి, నాగేంద్ర, రవీంద్ర, సుగుణ రావు, శ్రవణ్ రెడ్డి, రామ్ కళ్యాణ్, లలిత, పి వరలక్ష్మి, వరలక్ష్మి, యాస్మిన్ బేగం, రామస్వామి వంశీ రణదీప్, సాయి చందర్, ఇన్చార్జ్ సిస్టర్స్ అనూష, శోభ, శ్వేత, ద్వారక, సునీత, జ్యోతి పాల్గొన్నారు.

